తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
21 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

### ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**చౌటుప్పల్ సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం గాంధీ పార్క్ ఆవరణలో ట్రినిటి పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మి హాజరయ్యారు. మహిళలు, విద్యార్థినీలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణలో మహిళలకు ఇష్టమైన పండగ బతుకమ్మ అన్నారు.

మిగతా 2లో










# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**కోదాడ, సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కోదాడ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. ఉమర్ అన్నారు. శనివారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని కేఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ . గిరిజనుల హక్కులను తెలుపుతూ, పలు న్యాయపరమైన సూచనలను, ఉచిత న్యాయపరమైన సలహాలను చేశారు.ఎదుటి వారి జీవితంలోకి ఎప్పుడు వెళ్ళవద్దని, మీ గురించి మాత్రమే

మిగతా 2లో

# రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### రైతుల ఆర్థిక అభివృద్ధికే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం



**పినపాక, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
ఉపాధి హామీ పని పథకం ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీనే అని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పినపాక మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుపేదలు ఆదాయ ఆర్జనతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, తహసిల్దార్ గోపాలకృష్ణ, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మధు, అడవి శాఖ అధికారి వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు గోగ్గల నాగేశ్వరరావు, తోలం కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొర్సా ఆనంద్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు బషీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులు తప్పనిసరి అంగన్వాడీలు,ప్రాథమిక పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్తా మెయిన్ పేజీలో

## ఆకాశమే హద్దుగా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వార్తా మెయిన్ పేజీలో

## ప్రచార బోర్డుల.. యమ పురికి రహదారుల

కాసుల కక్కుర్తి కోసం గ్రామపంచాయతీల నిర్వాకం..

గతంలో ఈ బోర్డుల కారణంగా ఇద్దరి యువకులు మృతి

తొలగించి ఆవేదన వ్యక్తం చేసిన మృతుల బంధువులు, స్నేహితులు?

అర్ధ రాత్రుల్లు బోర్డులు పెడుతున్న వ్యక్తులు

వార్తా మెయిన్ పేజీలో

# అక్రమ మట్టి రవాణాపై పోలీసుల కఠిన చర్యలు

**బోనకల్, సెప్టెంబర్ 20,(జనం సాక్షి):** బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామ శివార్లలో శనివారం అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లిన బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న రెండు టిప్పర్లు ఖాళీగా , ఒక టిప్పర్‌లో మట్టి లోడ్ తో ఉండడంతో లోడ్ చేసిన టిప్పర్‌ను చర్య కోసం మైనింగ్ శాఖకు పంపారు. అలాగే ఖాళీగా ఉన్న రెండు టిప్పర్లపై ఈ-చలాన్లు విధించి మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బోనకల్ మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక , అక్రమ మట్టి రవాణా పై కఠినమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

బతుకమ్మ సంబరాలకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ సంబరాలు భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ట్రినిటీ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. గాంధీ పార్కు మైదానం మధ్యలో ఏర్పాటు చేసిన అతిపెద్ద బతుకమ్మ ఆకర్షణగా నిలిచింది.

**సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ**

పండుగను అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, పాఠశాల చైర్మన్ కే వి బి కృష్ణారావు, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయ బృందం, మహిళలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరుపుకునే సంప్రదాయ పండుగ బొడ్డెమ్మ

**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 27వ వార్డు ఆర్ కె గార్డెన్స్ వద్ద గత ఆరు సంవత్సరాలుగా బొడ్డెమ్మ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ముందుగా తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకునే సంప్రదాయ పండుగ బొడ్డెమ్మ.సకల కష్టాలు, అరిష్టాలు తొలగిపోవాలని కోరుతూ గౌరీదేవి రూపంలోని బొడ్డెమ్మను తొమ్మిది రోజుల పాటు మహిళలు పూజించిన అనంతరం బొడ్డెమ్మను నిమజ్జనం చేస్తారు.శుక్రవారం రాత్రి వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఆడి పాడారు.అనంతరం బొడ్డెమ్మ నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ బొడ్డెమ్మ పిల్లల పండుగ అయితే బతుకమ్మ పెద్దల పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గూడ భాగ్యలక్ష్మి, శానాల సబిత, చిన్నబత్తిని మేరి,బొజ్జ విజయ, చెన్నబోయిన జ్యోతి, భాగ్య, మద్దెబోయిన కవిత, బొజ్జ విజయ, కొమర్రాజు పద్మ, జాజిరాల శైలజ, దండి సరిత, నామా లలిత, పేర్ల కల్పన, వట్టె స్వప్న, సరిత, లలిత, పద్మ, కొమిరిశెట్టి అనూష, బిక్షమ్మ, సట్టు రేణుక, మరిపెల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఇండియన్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ పేర్ల రమేష్ అన్నారు.శనివారం ఆ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో టీచర్లు అరుణ, దీప్తి, హాసియా, స్వప్న, రేణుక,భాస్కర్,శ్రీకాంత్,సిబ్బంది,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



## జీనియస్ హై స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**భువనగిరి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి కైనా బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక జీనియస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాటిని ఒకచోట పెట్టి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రావణాసుర వద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ధరించిన వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, తోట శ్రీధర్, ప్రిన్సిపాల్ బి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఏఓ గొపగోని రవిమరియు పిఈటిలు కొండెడ్డి శ్రీకాంత్ రమేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం మొదలగువారు పాల్గొన్నారు.



## పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలి

### అంగన్వాడీ సూపర్వైజర్ ఎన్ .రాజ్యలక్ష్మి

**నేరేడుచర్ల (జనంసాక్షి ):** మండలంలో కందుల వారి గూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, చిరు ధాన్యాల ప్రాముఖ్యత గురించి, ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ



తగ్గించుకోవాలని సూపర్వైజర్ ఎన్ .రాజ్యలక్ష్మి తెలియ జేశారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు.పాఠశాల ఉపాధ్యాయులు రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకో గుడ్డు తినడం వల్ల సమతుల ఆహారం, ప్రోటీన్ శరీరానికి అందుతుందని ప్రతిరోజు గుడ్డు తినాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా బంగారమ్మ,తల్లులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



### కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభను

## జయప్రదం చేయండి

**హాలియా, సెప్టెంబర్ 20 జనంసాక్షి :** ఈనెల 25న హాలియాలో జరిగే మండల మహాసభ కు గీత కార్మికులు, గౌడ్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు పిలుపు నిచ్చారు. స్థానికంగా శనివారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంఘం ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలోజిల్లా ఉపాధ్యక్షులు వేముల కొండ పుల్లయ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు. చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని.. ఈ వృత్తిలో ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని.. వాటి నివారణకై ప్రతి గ్రామంలో అర్హులైన గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన గ్రామ సొసైటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మీరు ఆలోచించండి అని అన్నారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయాన్ని పొందవచ్చునని, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ల గురించి, ఫోక్స్ యాక్ట్ ల గురించి, లీగల్ సర్వీసెస్ యాక్ట్ గురించి సంపూర్ణంగా ఆయన వివరించారు. ట్రైబల్ ఏరియాలో జీ.వో. ఎం.ఎస్. నెంబర్ 57 ఆధారంగా గిరిజనులకు ప్రత్యేక కోడ్స్ ఉంటాయన్నారు. విద్యార్థులు కానీ, యువకులు కానీ అనవసర విషయాలలో కోర్టు మెట్లు ఎక్కవద్దని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళా చట్టాలు రక్షణ ఏ విధంగా కల్పిస్తాయో వివరించారు. కళాశాలలో విద్యార్థులు అమ్మాయిలను వేధించినట్లయితే కేసులవుతాయని, చదువు పట్లనే శ్రద్ధ పెట్టి సెలవుల్లో కూడా అధ్యయనం చేయాలని, మెరుగైన ఫలితాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన అన్నారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ...ఇలాంటి సదస్సులు అందరిలో విజ్ఞానాన్ని పెంచుతాయని, ఆవేశాన్ని అదుపులో పెట్టుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, మహిళలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే న్యాయ సేవా సంస్థను సంప్రదించినట్లయితే పరిష్కారం చూపిస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి న్యాయ విజ్ఞాన సదస్సులు కళాశాలలో నిర్వహించడం వలన విద్యార్థులకు అవగాహనతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుందని, ఇలాంటి చైతన్య సదస్సు లను ఇక్కడ ఏర్పాటు చేసినందుకు సంతోషిస్తున్నామని అన్నారు. అనంతరం జడ్జి ఎం.డి. ఉమర్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల వల్లి వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు ఆర్. పిచ్చిరెడ్డి మాలోత్ సైదా నాయక్ , న్యాయవాదులు రామిశెట్టి రామకృష్ణ, గట్ల నరసింహారావు, హేమలత,దొడ్డ శ్రీధర్లతో పాటుగా మండల లీగల్ సర్వీస్ అథారిటీస్ మెంబర్స్ జి. మౌనిక, జి. శైలజ, జె.సైదమ్మ, ఎం.డి. మజహర్, దార. యేసోబులతో పాటుగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్‌లో సత్తా చాటిన 17 మంది విద్యార్థులు

## రంగోత్సవం సెలబ్రేషన్స్ నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ 2025-26లో పాల్గొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు



**భువనగిరి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**

రంగోత్సవం సెలబ్రేషన్స్ నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ 2025 -26ఈ విద్యా సంవత్సరం జాతీయ స్థాయిలో రంగోత్సవం సెలబ్రేషన్స్ అండ్ నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ ముంబై వారు నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు బోనగిరి నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఊహించిన విధంగానే ఈ గురుకుల పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు నేషనల్ లెవెల్ లో విజయాన్ని సాధించి సత్తా చాటారు.

వివిధ పథకాలను సాధించిన విద్యార్థుల వివరాలు

1. ఏం హర్షవర్ధన్ 8A, ఆర్ట్ మెరిట్ అవార్డ్ ట్రోఫీ మరియు సర్టిఫికెట్.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థుల వివరాలు

1. బి విగ్నేష్ 8ఏ 2. కే సందీప్ 7బి
3. బి భాను ప్రసాద్ 8,4. వి యశ్వంత్ 6బి
5. ఏ చైతన్య చంద్ర 7బి 6. హెచ్ శివ సాయి కృష్ణ 7బి,7. జి బన్నీ 6ఎ

సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థుల వివరాలు

1. జై తరుణ్ 9బి 2. కే వర్షిత్ 5ఎ 3. పి రాహుల్ 6బి 4. జె జశ్వంత్ 8ఎ 5. టీ అవినాష్ 8ఎ

కాంస్య పథకం సాధించిన విద్యార్థుల వివరాలు

1. బి శ్రీనివాస్ 8ఎ 2. ఎస్ రాజన్న 6బి
3. డి శివతేజ 7ఎ 4. టీ అవినాష్ 8ఎ
5. ఆర్ నితిన్ 8ఎ ఈ విజయాలు సాధించడానికి కారకులైన ఆర్ట్ మాస్టారు లింగాల రమేష్ కి ఉత్తమ ఆర్ట్ మాస్టర్ గా ట్రోఫీ అందుకున్నారు ఇన్ని పథకాలు సాధించినందుకు గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు ఒక మెమొంటో బహుమతిగా రావడం జరిగింది. ఈ బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ ఆర్ వెంకన్న గారు, ఉప ప్రధాన చార్యులు శ్రీ కె శ్యాం బాబు గారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం గణేష్, శ్రీలత, మిగిలిన అధ్యాపక బృందం ఈ విజయాన్ని సాధించిన లింగాల రమేష్ ఆర్ట్ టీచర్ గారిని మరియు విద్యార్థులను ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది.

# ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన డా. బొల్లెపల్లి కుమార్



**భువనగిరి, సెప్టెంబర్20(జనం సాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా. బొల్లెపల్లి కుమార్ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వులను ఈరోజు జిల్లా కలెక్టర్ కి సమర్పించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా డా. కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా, అనాజిపురం గ్రామ సర్పంచిగా, 16 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ అనేక ప్రజలకు సంబంధించిన సమస్యలపైన పరిష్కారం కోసం కృషి చేశానని, చట్టపరంగా కూడా కోర్టులో పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేశానని తెలిపారు. ప్రభుత్వం నామీద నమ్మకముతో నాకిచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కారం దిశగా నిరంతరం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని అందుకు అన్ని వర్గాల ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని కోరినారు.

# ఆడపిల్లలు పుట్టారని భార్యను వదిలేసిన భర్త..



## ఆడపిల్లలు పుట్టారని భార్యను గెంటేసిన ప్రబుద్ధుడు
## ఇంటిముందే ఇద్దరు కూతుళ్ళతో భార్య ధర్నా

**తుంగతుర్తి సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**

రెండవ కాన్పులో కూడా మళ్లీ ఆడపిల్ల పుట్టడంతో ఆ మహిళకు కష్టాలు మొదలయ్యాయి కొడుకు పుట్టలేదని సాకుతో ఒకవైపు అత్త మామ మరోవైపు భర్త ఈసడింపులు తోడు కావడంతో ఆ మహిళకు వారు పెట్టే ఇబ్బందులు గుడిబండ లాగా మారాయి దీంతో నాకు వద్దు అంటూ గెంటేశారు ఈ సంఘటన తుంగతుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పేర్ల కుశలవ సుజాత దంపతుల కూతురు అనురాధ కు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మట్టపల్లి నరసయ్య వెంకటమ్మ దంపతుల కుమారుడు మధు తో 2012 లో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టే వరకు కాపురం సజావుగానే సాగింది. అప్పటి నుండి అత్తింటి వారి వేధింపులు మొదలయ్యాయి.ఆడపిల్లలు పుట్టారనే నెపంతో అత్తింటి వారు తమ కొడుకును విడిచి వెళ్లి పోవాలని మానసికంగా శారీరకంగా హింసించ సాగారు. భార్య భర్తల పంచాయతీ పోలీస్ స్టేషన్ నుండి పెద్దమనుషుల వరకు చేరింది కానీ సమస్య పరిష్కారం కాలేదు అలాంటి పరిస్థితిపై తన పుట్టింటికి వెళ్ళిన అనురాధ శుక్రవారం తన అత్తగారింటికి ఇద్దరు బిడ్డలతో కలిసి రాగా మధు అతని తల్లిదండ్రులు ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఇంటి ఆరుబయట రాత్రి తన ఇద్దరు బిడ్డలతో కలిసి ఇంటి ముందు న్యాయం చేయాలంటూ కూర్చుంది. దీంతో మాజీ జెడ్పిటిసి సిపిఎం మహిళా నాయకురాలు తాటి విజయమ్మ చొరవ తీసుకొని ఇంట్లోకి ప్రవేశించింది. ఇలా ఉండగా బాధిత మహిళ భర్త మధు గుట్టు చప్పుడు కాకుండా రెండో వివాహం చేసుకున్నాడని తెలియడంతో మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మొదటి భార్య సమస్య పరిష్కారం కాకుండానే చట్ట వ్యతిరేకంగా రెండో వివాహం చేసుకున్న మధును చట్ట రీత్యా శిక్షించి బాధిత మహిళలకు న్యాయం చేయాలని మహిళలు పెద్ద ఎత్తున కోరుతున్నారు విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు దీంతో అక్కడికి చేరుకున్న మహిళలు మహిళలకు న్యాయం చేయాలంటూ కోరడంతో అక్కడికి చేరుకున్న బాధిత మహిళ అత్తమామలు ఇట్టి సమస్యను పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకుంటామని హామీ ఇవ్వడంతో బాధిత మహిళల ను ఇంట్లోకి పంపించారు





## లిటిల్ ఛాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గుర్రంపోడు సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**

గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినులు,విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల నిలయమని అన్నారు.పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం, బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియపరచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న,కడారి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్,నవీన్,నరేష్ పిల్లి పరిమళ, చంద్రకళ, రమాదేవి,జిన్ని, సుబ్బి,దివ్య,అఖిల,హసీనా, సోనాలి,జ్యోతి,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీవిటీ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు ఔదార్యం

## సొంత నిధులతో ఆమనగల్లు స్మశానవాటిక మట్టి రోడ్డు ఏర్పాటు



**వేములపల్లి,సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**

ఎవరో వస్తారు ఏమో చేస్తారు అని ఎదురు చూడకుండా తాను పుట్టి పెరిగిన గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్,టివిటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్ల వెంకటేశ్వర్లు- అశోకకుమారి దంపతులు. ఆమనగల్లు గ్రామానికి చెందిన వ్యక్తులు మృతి చెందిన సమయంలో అంత్య క్రియలు నిర్వహించేందుకు గ్రామంలోని శ్మశాన వాటికకు వెళ్లేందుకు సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో నీరునిలిచి రహదారి బురదమయమై చిత్తడిగా మారడంతో శ్మశాన వాటికకు మోకాళ్లలోతు బురదలో గ్రామ ప్రజలు వెళుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల మృతి చెందిన చింతకాయల బాలయ్య అంత్యక్రియలలో పాల్గొన్న తాళ్ల వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను స్వయంగా చూసి స్పందించారు. వరద ప్రవాహం లో చిక్కుకొని ఇటీవలమృతి చెందిన టివిటి ఫౌండేషన్ వ్యవస్థాప సభ్యుడు మద్దేబోయిన రామకృష్ణ జ్ఞాపకార్థం స్మశాన వాటిక రహదారి ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు.తన సొంత నిధులతో శనివారం రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేశారు .ఈకార్య క్రమంలో టివిటి ఫౌండేషన్ సభ్యులుమధ్యబోయి న చిన్న వెంకన్న, ముండ్ల కళ్యాణ్ యాదవ్, పేర్ల గోపి,కోల సైదులు, రాపోలు రమేష్, పిట్టల మల్లేష్, సంపంగి ఎల్లేష్,పెరుమళ్ళ జోజి,మున్న మహేష్, ఉత్తెర్ల శ్రీనివాస్, గొట్టిపర్తి ఎల్లయ్య, బయ్య సైదులు, మున్న కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# యండిఆర్ హై స్కూల్‌లో వైభవంగా బతుకమ్మ వేడుకలు




**హుజూర్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** పట్టణంలోని యం డి ఆర్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పాఠశాల చైర్మన్ దామోదర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వివిధ రకాల పూలను సేకరించి, అందమైన, రంగులద్దిన బతుకమ్మ లను తయారు చేశారు. ఈ ప్రక్రియలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సేకరించిన రకరకాల పూలతో అలంకరించిన పెద్ద పెద్ద బతుకమ్మలు పాఠశాలలో ఏర్పాటు చేశారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు, బాలికలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, బాలికలు ఆడిన బతుకమ్మ ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి. బతుకమ్మ వేడుకల అనంతరం కృష్ణా నదిలో బతుకమ్మ లను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో ఈ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, బతుకమ్మ పూలతో ప్రకృతిని ఆరాధించే పండుగని, ఇది తెలంగాణ సంస్కృతికి ప్రతీక, ఆడపడుచులంతా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, చుట్టూ చేరి ఆడుతూ పాడుతూ గౌరమ్మను కొలుస్తారు అన్నారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గురించి వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు. ఈ ఈ కార్యక్రమంలో ఏ ఓ పింగళి నర్సిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ విద్యా భారతి పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ వేడుకలు

**తుంగతుర్తి సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తీరక్క పూలతో రంగులతో బతుకమ్మను కూర్చి పేర్చారు అనంతరం పూజలు చేసి బతుకమ్మ పాటలతో సందడి చేశారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట గోపాల్. అంబటి రమేష్ రామచంద్రు సురేష్. అనిత. సునీత. సరిత. ఉమా. స్వప్న. రాధా తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి నారి కార్యక్రమానికి ప్రారంభించిన వైద్యాధికారి

**భువనగిరి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
హన్మాన్ వాడ లోని బస్తీ దావకాన లొ ఈ రోజు "స్వస్థి నారి, స్వ శక్తి పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రారంభించిన వైద్య అధికారి డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ ప్రతి మహిళలు, ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు (హై బీపీ), మధు మేహం (షుగర్), ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు.క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం, సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం సికెల్ సెల్ డిసీజ్ కార్డులు, జారీ, కౌన్సెలింగ్ అందించడం. జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గైనకాలజీ, నేత్ర, ఈ ఎన్టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్,సర్జన్ మొదలైన వైద్యులు, శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం యువత, మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా



నిర్వహించబడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్తవయస్సులైన అమ్మాయిలకు అవగాహన కల్పించడం, పలు ఆరోగ్య పరమైన అంశాలపై యువతకు చైతన్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు అలాగే కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయని అన్నారు మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని తెలిపారు. కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా,అర్పిత. డా.మణికంఠ,డా.స్వప్న డా. వినిత్ రెడ్డి నర్సింగ్ ఆఫీసర్ జి రాజేశ్వరిఎఎన్ ఏం మంజుల, దుర్గ లావణ్య, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో

### భాగముగా పిచ్చి మొక్కలు, చెత్త తొలగింపు



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి) :**
పట్టణంలోని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగముగా పురపాలక సంఘ పరిధిలో శనివారం స్థానిక పోలీస్ క్వార్టర్స్ పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. 14 వ వార్డులో ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల పరిసరాలలో పిచ్చి మొక్కలు తొలగింపు, కోదాడ రోడ్డు మాధవరాయిని గూడెం స్టేజ్ వద్ద రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లి ఆ చెత్త మొత్తాన్ని డంప్ యార్డుకు పంపించారు. ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్స్ పెక్టర్ ఎం. అశోక్, హుజూర్ నగర్ సబ్ ఇన్స్ పెక్టర్ మోహన్, పోలీస్ సిబ్బంది, 14 వ వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహాన్, వార్డు ప్రజలు, పురపాలక సంఘ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### గుర్రంపోడు గౌతమ్ హైస్కూల్లో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గుర్రంపోడు: సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**



గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులు,విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరిచే బతుకమ్మ సంబరాలను ముందస్తుగా పాఠశాలలో జరుపుకోవడం, బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియపరచడం సంతోష దాయకంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి,కరస్పాండెంట్ శిరీషా రెడ్డి, ప్రిన్సిపాల్ సంజీవ,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, నాగరాజు, పవన్, లోకేష్, సిసింద్రీ, రేణుక,యమున,నీలిమ,గాయత్రి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

### బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ అంకతి అప్పయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఉమామహేశ్వరరావు లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప నేత, ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి, భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనదేశంలో జన్మించడం మనకు చాలా గర్వకారణం అన్నారు. ఆయన జన్మదిన ఉత్సవాలలో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో చాలామంది సరైన సమయానికి రక్తము అందక తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఈరోజు మనమిచ్చే ఈ



రక్తమే ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతుందన్నారు. అన్ని దానాలలో కల్లా గొప్పది రక్తదానం అని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినటువంటి రక్త దాతలందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జనిగల శ్రీనివాస్, దుండిగల ఎల్లయ్య, మైలారిశెట్టి నాగేశ్వరరావు, వంగవీటి శ్రీనివాస్, జల్లా జనార్దన్, చిలుకూరి శ్రీనివాస్, కుక్కడపు వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీనివాస్, కల్లూరి నితిన్ మరియు హాస్పిటల్ సిబ్బంది, పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగస్తులు, రక్తదాతలు పాల్గొన్నారు.




# గీత కార్మికులకు 'గీతన్న బంధు'ను ప్రకటించాలి

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ

**చౌటుప్పల్ సెప్టెంబర్ 20(జనంసాక్షి)**
కల్లుగీతవృత్తితో జీవనోపాధి పొందుతున్న గీత కార్మికులను ఆధుకునే విధంగా ప్రభుత్వం గీతన్న బంధు పథకం ప్రవేశపెట్టి అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ కోరారు.శనివారం మండలంలోని ఎల్లగిరి రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండల కల్లుగీత కార్మిక సంఘం 10వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు.గీతన్న బంధు పథకంతో గీతన్నల బ్రతుకులు మారుతాయని ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, ఈ వృత్తితో గీత కార్మికులకు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడి ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, ఇంకా ఎందరో అంగ వైకల్యం చెందారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, అంగ వైకల్యులైన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతోందని తెలిపారు. వెంటనే ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో ఒక నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి గీత సంఘం యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గీత కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షుడిగా అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా అంతటి అశోక్ గౌడ్,ఉపాధ్యక్షులుగా ఉష్కాగుల రమేష్ గౌడ్, మల్లెగొని లక్ష్మయ్య గౌడ్, ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్,మారగోని మారయ్య గౌడ్, సహాయ కార్యదర్శులుగా పల్చం అంజయ్య గౌడ్, పొట్ట సాంబశివుడు గౌడ్, కోశాధికారిగా వల్లందాసు సతీష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోని జయరాములు జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, చౌటుప్పల్ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ అధిక సంఖ్యలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.





## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

**నేరేడుచర్ల ( జనంసాక్షి) :**ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదాయం కాపాడు కోవాలని అంజలి ఇంగ్లీష్ మీడియం అన్నారు. శనివారం ఆయన బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వ హించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ప్రకృతిలో పూసే పువ్వులతో నిర్వహించడం ఆ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మ వద్ద పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ లను, స్థానిక జాన్ పహాడ్ మేజర్ కలల్లో వదిలి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ లో

**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పాఠశాల చిన్నారులు తయారుచేసిన వివిధ రకాలైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ఎంగిలి పువ్వుతో ప్రారంభించి సద్దల బతుకమ్మతో తొమిది రోజులపాటు ప్రతిరోజు తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే ఆనందకరమైన పండుగ ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు పిట్టల రాములు, మాతాజీలు నాగమణి, స్వాతి, మానస, భవాని, జయ, రేణుక, శ్రావణి, నాగలక్ష్మి, సత్యవతి తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## జీఆర్ వివేకవాణి హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్, ప్రిన్సిపాల్ గుడిమళ్ల స్వప్న అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలని అన్నారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు.విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**చౌటుప్పల్ సెప్టెంబర్ 20 (జనం సాక్షి)**
మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఒంటెద్దు ఎట్టెమ్మ స్వీపర్ ఇటీవల కాలంలో మృతి చెందింది.జడ్పి హై స్కూల్ పదవ తరగతి బ్యాచ్ 2005-06 పూర్వ విద్యార్థిని విద్యార్థులు తమ వంతు సహాయంగా కుటుంబానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ బడిలో చదువుకునే రోజుల్లో మా బడికి, తరగతి గదులకు వరండా నీటిగా,బడి పరిసర ప్రాంతం అంత శుభ్రపరిచేవారు.ఎన్నో సేవలు అందించారని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

మునుగోడు సెప్టెంబర్ 20(జనం సాక్షి):
మునుగోడు మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి.చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి,బతుకమ్మ పాటలతో చిన్నారులు వేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదగొని బిక్షం గౌడ్,కరస్పాండెంట్ అనురాధ,అధ్యాపక బృందం జంగిలి నరసింహ, అశోక్,కోటి,వెంకటేశ్వర్లు, ాగర్, మనోహర్, లావణ్య, స్రవంతి, స్వాతి,మౌనిక,రాజేశ్వరి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధం

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

భువనగిరి, సెప్టెంబర్ 20(జనం సాక్షి)
పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు , మహిళల శ్రమ కారణంగానే సంపద వృద్ధి అవుతోందని కానీ వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్లుకు , అత్యంత ధనికులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందని అన్నారు. దేశంలో వివిధ పథకాల పేరుతో పేదలను ధనికులకు దత్తత ఇవ్వడం వెనుక పేదల వనరులను దోచుకునే కుట్రకోణం ఉందని వివరించారు. ఇటువంటి విధానం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు. కార్పొరేట్లు , ధనికులపై పన్నులు వేయడం ద్వారా సమకూరే నిధులను సమర్థవంతంగా పేదల అభ్యున్నతికి మళ్లిస్తే పేదరికం మాయమవుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరం చుట్టూ రింగు రోడ్ల ఏర్పాట్ల పేరుతో పాలకులు పేదల, రైతాంగం భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. దేశంలో వ్యవసాయాభివృద్ధి తిరోగమనంలో ఉందని



అన్నారు. భూమిలేని పేదలు, వ్యవసాయ కూలీలు తమ ప్రాంతంలో పనులు లేక ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళు ్తన్నారన్నారని వలసల వల్ల పేదల జీవన ప్రమాణాలకు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో వేలాది ఎకరా ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయన్నాని ఈ భూములను వ్యవసాయ కార్మికులకు, పేదలకు పంపిణీ చేస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని ప్రభుత్వానికి సూచించారు. పేదల కొనుగోలు శక్తి పెరగడానికి భూ పంపిణీ చేయడమే సరైన మార్గమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని, మిగులు భూములు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య , జూకంటి పౌల్ , జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, అందెల జ్యోతి, బొల్లెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై సిపిఎం పాదయాత్ర

## లక్ష్మీపురం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర



**బోనకల్, సెప్టెంబర్ 20,(జనంసాక్షి)**
అర్హులైన వారికిందరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలని, గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి బోనకల్ తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ పాదయాత్రను లక్ష్మీపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు. అమరజీవి కిలారు తిరుపతయ్య స్థూపం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలారు తిరుపతయ్య స్థూపానికి పోతినేని సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, గార్లపాడు, రావినూతల, బోనకల్, మండల తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. తహసిల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి కి పోతినేని సుదర్శన్ రావు, మడిపల్లి గోపాలరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాదినేని వీరభద్రరావు తదితరులు అందజేశారు.

అనంతరం ముగింపు సభ జరిగింది. ఈ సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఆనాడు మధిర ఎమ్మెల్యేగా ఉన్న బోడెపుడే వెంకటేశ్వరరావు సిపిఎం కార్యకర్తల అభివృద్ధి కోసం పనిచేయలేదని, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారన్నారు. ఆనాటి సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గాల లాగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయాలని బోడెపుడి వెంకటేశ్వరరావు కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుత మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేవలం కాంగ్రెస్ కు చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇస్తున్నారని, ఇది ఎక్కడ న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఈ పద్ధతి మానుకోవాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈరోజు పాదయాత్రకు వచ్చిన వందలాదిమంది నిరుపేదలు తాము డబ్బులు ఇస్తే రాలేదని కడుపు మంటతో పాదయాత్రకు వచ్చారన్నారు. అర్హులైన పేదలందరితో భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు విమర్శించారు. ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అరులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వలేదని చెప్పిన కాంగ్రెస్ నేడు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. ఉత్సాహపూరితంగా ప్రసంగం కొనసాగడతో సిపిఎం శ్రేణులలో ఉత్సాహం ఉరకల వేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల నాయకులు తుళ్లూరు రమేష్, గుడ్డురి ఉమ, జొన్నలగడ్డ సునీత, పసుపులేటి నరేష్, చిట్టుమోదు నాగేశ్వరరావు, గుగులోత్ నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, నోముల పుల్లయ్య, మాదినేని వీరభద్రరావు, దొండపాటి సత్యనారాయణ జోనిబోయిన గురవయ్య, ఎర్రగాని నాగరాజు, గుడ్డురి వెంకట నరసయ్య, కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, మర్రి తిరుపతిరావు, డివైఎఫ్ఐ ఖమ్మం పట్టణ కార్యదర్శి రావులపాటి నాగరాజు, గుమ్మ ముత్తారావు, కళ్యాణపు శ్రీనివాసరావు, తమ్మారపు లక్ష్మణ్, కొమ్మినేని నాగేశ్వరరావు, నిమ్మతోట ఖాన, ఉప్పర శ్రీను, కొంగర వెంకటనారాయణ, వివిధ గ్రామాల నుంచి సిపిఎం శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు పరచాలి

## పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**టేకులపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు పరచాలని,వాటిలో ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళల పింఛన్లను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెంపు చేసి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు బోడ అమ్మి ఆధ్వర్యంలో మండలంలోని బేతంపూడి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పింఛన్దారులతో శనివారం ముట్టడి చేసి పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ నాయకులు జనక ఇస్తారు మాదిగ, మెంతిన ప్రభాకర్ మాదిగ, పోలేపొంగు వెంకన్న మాదిగ, కుక్క మూడు శంకర్ మాదిగ,భూక్య రమేష్ నాయక్, యాసం జనార్ధన్, వెంకటయ్య, భూక్య భిక్న నాయక్, భూక్య శంకర్, వెంకటమ్మ, రమాదేవి,రాములమ్మ, కృష్ణకుమారి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు

# సేవ, అంకితభావంతో పనిచేయాలి

### బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలి

### మండల విద్యాశాఖ అధికారి గుండా కృష్ణమూర్తి

**హాలియా, సెప్టెంబర్ 20 జనం సాక్షి :**
మండలంలోని ప్రైవేట్ పాఠశాల బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని.. సుశిక్షితులైన ఆరోగ్యకరమైన డ్రైవర్లు మాత్రమే నియమించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి అనుముల వారి ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కేంద్రంలో శనివారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల వారితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బస్సు డ్రైవర్ల కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని.. 60 సంవత్సరాల వయసు దాటిన వారిని నియమించవద్దని తెలిపారు. అదేవిధంగా ప్రతి బస్సుకు డ్రైవర్ తో పాటు యాక్టివ్ గా ఉండే ఒక సహాయకులు ఉండాలని.. అదేవిధంగా ప్రతి పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో చేర్చుకునేటప్పుడే వారికి సంబంధించిన ఆధార్ కార్డ్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ మొదలగు అన్ని వివరాలను అడ్మిషన్ రిజిస్టర్లు నమోదు చేయాలని.. ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్ మొదలగు వస్తువులను అమ్మరాదని.. ప్రైవేట్ పాఠశాలల అనేవి విద్యా కేంద్రాలు అని.. వ్యాపార సంస్థలు కాదని సేవా భావంతో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల మేనేజ్మెంట్ తడక వల్ల శ్రీను, ఉన్నం బాబు, రవికుమార్, ఆంజనేయులు, సతీష్ రెడ్డి, కోటిరెడ్డి, వెంకటయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్జేసి ఫ్రెషర్స్ డే

## ముఖ్య అతిథి గా హాజరై న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

**ఖమ్మం , సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
ఖమ్మం ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక విద్యార్థుల కేరింతల మధ్య స్థానిక ఎం.బి. గార్డెన్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చున్నారు. ఖమ్మం నగరం లో గత 26 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తమ కళాశాల అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ ప్రస్థానంలో బీకాం లో యూనివర్శిటీ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత తమకే దక్కుతుం దన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా తమ కళాశాల రెండు గోల్డ్ మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు. ఇది తమకు ఎంతో గర్వ కారణం అన్నారు. తమ కళాశాల ప్రారంభించిన నాటి నుండి 25వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులై య్యారని,వారంతా వివిధ రంగాలలో స్థిర పడినట్లు తెలిపారు. కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు యూనివర్శిటీ గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు. పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలకు, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా, ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు. దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు.



విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏ.లింగయ్య,ఎస్. లక్ష్మీపతి,డిగ్రీ ఇంచార్జీ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



## కిష్టారంలో పోషణ మాసోత్సవాల నిర్వహణ



**టేకులపల్లి, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని గంగారం సెక్టార్ పరిధిలో గల కిష్టారం గ్రామపంచాయతీ లెవల్లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఐ సై సి ఎఫ్ గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా వెయ్యి రోజులప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రతి చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తప్పకుండా పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జి లక్ష్మి ,ఏఎన్ఎం మానస, ఆశాలు,అంగన్వాడీ టీచర్స్, తల్లులు పాల్గొన్నారు.

## ముందస్తుగా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు








**టేకులపల్లి,సెప్టెంబర్ 20(జనంసాక్షి):** మండలంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరుపు కున్నారు. ఈ బతుకమ్మ సంబురాల్లో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో అలరిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ బోడ పుణ్యా నాయక్ మాట్లాడుతూ మన యొక్క సంస్కృతి సాంప్ర దాయాలను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపు కోవడంచాలా ఆనందాన్ని చ్చిందని, బతుకమ్మ యొక్క ఆవశ్యకత ను విద్యార్థులకు తెలియ జేస్తూ మీరు కూడా ముందు ముందు మన సంస్కృతి సాం ప్రదాయాలను విడనా డకుండా ఇటువంటి కార్యక్రమా లను, సంస్కృతి సంప్రదాయా లను కొనసాగించాలని తెలియ జేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ బోడా పుణ్య నాయక్, ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి,పాఠశాల డైరెక్టర్ గంగ, సహోపాధ్యాయులు సుధాకర్, భవాని, సునీత, లలిత, సరస్వతి, రజిత, రేణుక, కావ్య, సుశీల, మంగ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పసుమర్తి పద్మవిహాన్ పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్యూరిఫైయర్, ఆఫీస్ టేబుల్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ







**కల్లూరు సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, ఆర్యవైశ్య ప్రముఖులు దోసపాటి శ్రీనివాసరావు ల మనవడు పసుమర్తి పద్మవిహాన్ ( యూఎస్ఏ) మూడవ పుట్టినరోజు సందర్భంగా కల్లూరు ఎంపీడీవో ఆఫీస్ లో వాటర్ ప్యూరిఫైయర్ కల్లూరు పట్టణంలోని కలలివాడ, శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ఆఫీస్ టేబుల్ లను పసుమర్తి చంద్రరావు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు కుంచాల గురవయ్య, కనకపుడి జయరాజు,ఒబ్బన రాంబాబు, బొల్లం ఉపేందర్ గౌడ్, కొత్తపల్లి వీరేంద్ర, గుమ్మడిదల ప్రవీణ్, ఖమ్మంపాటి వెంకట్, మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి స్కూల్లో పిటిఎం - బతుకమ్మ సంబురాలు



**టేకులపల్లి,సెప్టెంబర్ 20( జనంసాక్షి):** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు పిటిఎం సమావేశం నిర్వహణతో పాటు ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ జి ఎఫ్) సారధ్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసుకొని వచ్చి పాఠశాల ప్రాంగణంలో అందరూ కలిసి బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.పాఠశాలలో చదువులతో పాటు,వివిధ అంశాలలో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం అందుకున్న వారిని ఈ సందర్భంగా బొకే లు, శాలువాలతో సత్కరించారు.అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పోగాకు లక్ష్మి ,బొమ్మనపల్లి జిల్లా పరిషత్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగీలాల్, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జి ఎఫ్) ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా కోఆర్డినేటర్, రిటైర్డ్ హెచ్ఎం మేకల జ్యోతి రాణి, జాయింట్ సెక్రటరీ కళ్యాణి,స్కూల్ హెచ్ ఎం ఉమా, అసిస్టెంట్ టీచర్ జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజా షారోన్,సిఆర్పి అబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఎస్ జి ఎఫ్ అడ్వైజర్స్, రిటైర్డ్ తహసిల్దార్ నాగరాజు, ప్రమీల దంపతులు బహుమతులను స్పాన్సర్ చేశారు.

## ఆశ్రమ పాఠశాలల డైలీ వేజెస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్
- టిడబ్ల్యూపిఈటిఏ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు



**టేకులపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి గత 9రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సందర్శించి సంఘీభావాన్ని,మద్దతును తెలిపారు. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ,పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని,వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన జీ.ఓ.64ను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని,మరణించిన వర్కర్ల యొక్క కుటుంబం లో ఒకరికి డైలీ వేజెస్ వర్కర్గా ఉద్యోగం ఇవ్వాలని,25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలు కేవలం డైలీ వేజెస్ వర్కర్లతో మాత్రమే నడుస్తున్నాయని,అనేక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరూ రెగ్యులర్ వర్కర్లు మాత్రమే పనిచేస్తున్నారని,వారితో పాఠశాలల నిర్వహణ అసాధ్యమని అన్నారు.ప్రభుత్వానికి అందిస్తున్న సేవలకు గాను జీతాలను పెంచడం చూశాము,కానీ ఉన్న జీతాలను తగ్గించడం అనేది ఇప్పుడే చూస్తున్నామని,ఇది వారిని నిరుత్సాహ పరచడమేనని,గతంలో ఎన్నడూ ఈ విధంగా చూడలేదని,రెగ్యులరైజ్ చేయమని డిమాండ్ చేస్తే ఈ విధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారుస్తూ జీతాలను తగ్గించడం సరైనది కాదని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని,వారికి ఇచ్చే జీతాలు కూడా సుమారు ఆరు నెలలుగా పెండింగ్లో ఉంటున్నా యని, తద్వారా వారికి వారి కుటుంబ పోషణ భారంగా మారు తున్నదని,ఆర్థికంగా వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వర్కర్లందరిని డైలీ వేజెస్ వర్కర్లుగా గుర్తించి పాత వేతనాలను చెల్లించాలని,వారి సర్వీసును రెగ్యులరై చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఏదో ఒక రోజు వారి సర్వీసులు రెగ్యులరైజ్ అవుతాయనే ఆశతో ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉంటే ఇప్పుడు వయసు మీద పడిన సమయంలో వారి సర్వీసును గుర్తించకుండా డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగామార్చడం న్యాయబద్ధమైనది కాదని అన్నారు.వర్కర్లు సమ్మెలో ఉండడంతో పాఠశాలల నిర్వహణలో ప్రధానో పాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలలోని హాస్టల్ గదులు,తరగతి గదులు, టాయిలెట్లు, పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని, సకాలంలో భోజనాలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,దసరా సెలవుల తరువాత డైలీ వేజెస్ వర్కర్లు విధులలో చేరకపోతే పాఠశాలలన్నీ అపరిశుభ్రంగా మారి విద్యార్థులు ఉండలేని, తరగతులు నిర్వహించలేని పరిస్థితులు ఉంటాయని,వెంటనే వారితో చర్చించి వారి న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్క రించి వారి సమ్మెను విరివింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు ఎ.కిషన్, కె.ఎర్రయ్య, డి.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, బి.వీరన్న, బి.కస్నా నాయక్, టి.రామారావు, ఎం.రాంబాబు, కె.బిక్షమయ్య, బి.శ్రీవాణి, జి.బిచ్చ,డి. స్వామి,జానయ్య పాల్గొన్నారు.

### ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

## మల్కోడు జిల్లా పరిషత్ హై స్కూల్లో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమం







**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 20 (జనంసాక్షి)** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ ర్యాలీ అనంతరం విద్యనభ్యసిస్తున్న బాలికలు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి నృత్యాలు చేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం మన బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటాం అని తెలిపారు ఇది పూల పండగ మాత్రమే కాదు సోదర భావం ఐక్యత తెలంగాణ ఆడబిడ్డలు ఒక్కపొద్దు ఉండి రంగు రంగుల పూలతో అలంకరించి మధ్యలో గౌరమ్మను ఉంచి ఆటపాటలతో జరిగే మహా పండుగ బతుకమ్మ అని తెలిపారు.మర్కోడు జిల్లా పరిషత్ హెచ్ఎం బాబూలాల్ మాట్లాడుతూ మర్కోడులో స్వచ్ఛభారత్ కార్యక్రమనిర్వహించి పర్యావరణ పరిశుభ్రత పై ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో చేతిలో చీపురు పట్టు చెత్తను తరిమికొట్టు,కాలుష్యాన్ని తరిమికొడదాం భూమిని బ్రతికించుకుందాం, పర్యావనరుల లోపం మానవులకే శాపం,అని నినాదాలు చేసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు ఆడపిల్లలు వలయంగా చేరి పాడే బతుకమ్మ పాటల్లో తెలంగాణ మట్టిలోనే మనసు ప్రతిభందిస్తుందని తెలిపారు ఈ పండుగ స్త్రీ శక్తిని పర్యావరణ పరిరక్షణను సంప్రదాయాల గౌరవాన్ని మనకు గుర్తు చేస్తుంది అందరం కలిసి బతుకమ్మను పండుగను ఘనంగా జరుపుకుందాం అని అన్నారు.

మన సంస్కృతిని కాపాడుకుందాం. తెలంగాణ గౌరవాన్నినిలబెట్టుకుందాం అని అన్నారు. ఈకార్యక్రమంలో మర్కోడు ప్రధాన ఉపాధ్యాయులు హెచ్ఎంబాబూలాల్, చందర్రావు, శారదామని,సురేష్, వేణుగోపాల్,హరికృష్ణ,చిన్నే శ్వరరావు,ప్రేమ్ కుమార్,బన్సీలాల్ హరినాథ్, చీమలభద్రమ్మ,కొమరం లాలయ్య,కృష్ణ గ మోహన్ బాబు లక్ష్మీనారాయణ, సాంబశివరావు రాంబాబు,కుమార్ రాజా,కే రామయ్య,బీ శ్రీను,చిన్న రమేష్,అంగన్ వాడి టీచర్ బాయమ్మ, ఆయా జోగ సావిత్రి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు జనన ధ్రువీకరణ పత్రాలు అందజేత

**టేకులపల్లి, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** జనన ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, మీ సేవలో చుట్టూ తిరిగి ఎన్నో ప్రయాసాలు బడి తీసుకోవాల్సిన జనన ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా విద్యార్థుల జనన ధ్రువీకరణ పత్రాలను పాఠశాల ఉపాధ్యాయులే ప్రత్యేకంగా దృష్టి సారించి ఆ పత్రాలను తెప్పించి విద్యార్థులకు అందజేయడం ఎంతో అభినందనీయం, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. టేకులపల్లి మండలంలోని ఎంపీయుపియస్ మద్రాస్ తండాలో పేరెంట్స్ మీటింగ్ శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల పేరెంట్స్, మహిళలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాస్ తేజావత్ బాలాజీ, జి. మంగ బి.రాధా పాల్గొని ముందస్తుగా పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఆటపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీముడు, రాకేష్, బి.సక్రామ్ బి.మంగీలాల్ పాల్గొని విజయవంతం చేశారు.

ప్రగతి విద్యాలయంలో

## ఘనంగా బతుకమ్మ వేడుక సంబరం

### వివిధ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**కూసుమంచి, సెప్టెంబర్ 20,( జనంసాక్షి)** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. అశ్వయుజ మాసంలో వచ్చే బతుకమ్మ దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందుగా నిర్వహించే పూల బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ , బొడ్డెమ్మ,ఆమె గౌరీ దేవి, బతుకమ్మను, (ఏడు రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ) శనివారం నాడు ఘనంగా ప్రగతి విద్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయము కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా బతుకమ్మను వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనగా, ఇంకా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ముందుగానే బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ దసరా పండుగ సందర్భంగా ఈ సెలవుల్లో విద్యార్థులందరూ ఇంటిదగ్గర జాగ్రత్తగా ఉండి మంచిగా చదువుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు అధ్యాపకుల బాటలో నడిచి విద్యా రంగంలో మంచి ఫలితాలను సాధించాలి

### డాక్టర్ మట్టా దయానంద్

**పెనుబల్లి, సెప్టెంబర్ 20(జనంసాక్షి)** కళాశాల విద్యార్థులు అధ్యాపకుల బాటలో నడిచి విద్యారంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవటం ద్వారా తమ భవిష్యత్తు బంగారు బాటగా మార్చుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు, శనివారంపెనుబల్లి మండలంపెనుబల్లి ప్రభుత్వం జూనియర్ కాలేజీ లో ఫ్రెషర్స్ డే కార్యక్రమంలొ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ జూనియర్ కాలేజ్ లో, ఎంసెట్ లో ఉత్తమ ర్యాంకులు, సాధించిన స్టూడెంట్స్ కు బహుమతులు అందించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అభివృద్ధి కీ సహకరించిన ఎం ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి, దయానందులకు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఏ ఎం సి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులుకీసర శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, అలుగోజు చిన్న స్వామి, వంగా దామోదర్ , పిల్లి నవ జీవన్, మిట్టపల్లి కిరణ్ కు మార్, బొర్రా కోటేశ్వరరావు, దొంతు మాధవ్, మల్లెల రాజా తదితరులు పాల్గొన్నారు.







## రామాపురం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

**చిలుకూరు, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** మండలంలోని రామాపురం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ విద్యా కమిటీ చైర్మన్ నిదానపు సోమయ్య మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీక బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పాటలతో జానపద గీతాలతో పండుగను జరుపుకుంటారు. రంగుల రంగుల పూలతో తెలంగాణా పల్లెలు కళ కళలాడుతు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుకుంటారు తెలుగింటి ఆడపడుచులు అందరూ ఒకచోట చేరి బతుకమ్మ పండగ నిర్వహించుకుంటారని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసంత,మాజీ విద్యా కమిటీ చైర్మన్ నిదానపు సోమయ్య, పద్మ, కమల,జ్యోతి, ముని రోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: టీఎస్ యుటిఎఫ్



**బోనకల్, సెప్టెంబర్ 20,(జనంసాక్షి):** ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు బోనకల్ మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అన్నారు. టేటు పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు పునఃసమీక్షిం చాలని కోరుతూ ఎస్టిఎఫ్ఐ తరపున రిపిటిషన్ వేయనున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో రిపిటిషన్ వేయాలని కోరారు. బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సమయ సారణిని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్ స్కెల్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా డి ఏ లను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయా లని, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల నెల ప్రమోషన్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో, మండల అధ్యక్షు లు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కార్యదర్శి పి. నరసింహారావు, ఉయ్యాల రామారావు, బి .నిర్మల, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖమ్మం స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బతుకమ్మ మరియు దసరా సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు రావడం జరిగింది. మరియు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించుకొని తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కిషోర్ గారు,శ్రీ కొండ శ్రీధర్ రావు గారు మరియు ఉమా కిషోర్ గారు పాల్గొని,వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు చాలా ప్రాముఖ్యం ఉందని,ఈ కాలంలో దొరికే వివిధ రకాల పూలను వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లుతూ,అందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీనికి ప్రతీకగా చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని, దానికి అనుగుణంగా రావణవధ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు చేసిన నృత్య ప్రదర్శనలను అందర్నీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలలో తేలియాడిన త్రివేణి





**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశంలో సాక్షాత్ దుర్గామాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించేటువంటి బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విజయదశమి, దసరా, బతుకమ్మ పండుగ మొదలైన పేర్లతో పిలిచే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లె పల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో “అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు”




**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో పూల పండుగ అయిన బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆడపిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సాంస్కృతిక కళలతో మహంకాళి అమ్మవారి వేషాధారణలతో కనులవిందుగా ప్రకృతి పరవసించేలా సంబరాలు అంబరాన్నంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని, తెలంగాణలో అన్ని కుటుంబాలలోని ఆడపడుచులు వారి అన్నదమ్ములు కలకాలం ఆనందంగా జీవించాలని కోరుతూ తంగేడూ, బంతి, చేమంతి ఇంకా వివిధ రకాల పూలను బతుకమ్మగా పేర్చి, గౌరమ్మను ప్రతిష్టించి 9 రోజుల పాటు జరుపుకునే పండుగ అని తెలియజేస్తూ, కామ, క్రోద, లోభ, మధ, మోహ, అహంకారం, మాత్సర్య, అసూయ, చిత్తం, మానస్ వంటి చెడు లక్షణాలు ప్రతి మనిషి దూరం చేసుకొని మంచివైపు నడవాలంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయదశమిని జరుపుకుంటున్నామంటూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూనే నూతన ఆవిష్కరణలకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించుటకు చక్కటి ప్రణాళికలను సిద్ధంచేసి ఆచరిస్తుందంటూ బతుకమ్మలతో వచ్చి అలరించిన విద్యార్థినులను, ఉపాధ్యాయినిలను మరియు తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలందరూ ప్రకృతిలోని తీరొక్కపూలను తెచ్చి మహాలయ అమావాస్య మొదలుకొని 9 రోజులు సద్దుల బతుకమ్మతో తెలంగాణ పూల పండుగ జరుపుకుంటూ రకరకాల పిండి వంటలను ప్రసాదాలుగా చేస్తూ తెలంగాణ సంస్కృతిని, గొప్పతనాన్ని తెలియజేస్తూ కుటుంబమంతా కలకాలం సుఖసంతోషాలతో ఉండాలని గౌరమ్మను పూజిస్తూ జరుపుకునే పూలపండుగ, ప్రకృతిపండుగ ఆడపడుచుల కేరింతల పండుగ బతుకమ్మ పండుగని తెలియజేస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీ మోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
బతుకమ్మ సంబరాలు ముందుగానే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించారు. ఆదివారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో శనివారం నాడు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మల చుట్టూ ఆడుతూ పాడుతూ సంబరాలు నిర్వహించారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అయ్యన్నపాలెంలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాల చంద్రుగొండ అంబేద్కర్ నగర్ లోని పిఎస్ లో తోపాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్య పూలు పేర్చి బతుకమ్మలుగా మార్చి పండుగ వాతావరణాన్ని కల్పించి ఆడారు.

# పినపాక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**పినపాక, సెప్టెంబర్ 20(జనంసాక్షి):**
పినపాక మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం నాడు ఘనంగా ముందస్తు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినీలు వివిధ రంగుల పూలతో అందమైన, ఎత్తైన బతుకమ్మలను పేర్చారు. విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కలిసి కోలాటం , నృత్యాలు చేశారు. తదుపరి విద్యార్థులకు బతుకమ్మ, దసరా పండుగల విశిష్టతను ఉపాధ్యాయులు తెలియపరిచారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 03 వరకు ప్రభుత్వ పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించినందున ఈ రోజు ఈ సంబరాలు జరుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు కె రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిరెడ్డి, రాంబాబు, కేశవరావు, గాంధి తదితరులతో పాటుగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో వివరాలు క్యాటగిరి వారీగా తయారు చేస్తున్నాం

## తహసిల్దార్ గోపాల కృష్ణ



**పినపాక, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
రాష్ట్ర ఎన్నికల అధికారి, భద్రాద్రి జిల్లా కలెక్టర్ ల ఆదేశానుసారం 2022 -2025 ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలను కేటగిరీల వారీగా తయారు చేస్తున్నామని పినపాక తహసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. శనివారం పినపాక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. క్యాటగిరి - ఎ లో 2002, 2005 ఓటర్ల జాబితాలో పేరు నమోదు అయిన వారు, క్యాటగిరి- బీలో ఓటర్ల జాబితాలో పేర్లు లేకుండా ఉండి 01- 07-1987 కంటే ముందు జన్మించిన వారు, క్యాటగిరి- సీ లో 1987 నుండి 2004 సంవత్సరాల మధ్య జన్మించిన వారు, క్యాటగిరి- డీ లో 2004 తర్వాత జన్మించిని విభజిస్తున్నామని తెలిపారు. ఈ ఏబిసిడి కేటగిరీలో వచ్చిన సంఖ్య మొత్తం వాటర్ జాబితాలో ఓటర్ల సంఖ్యకు సరిపోయే విధంగా బిఎల్వోల సహాయంతో పూర్తిస్థాయిలో పని నిర్వహిస్తున్నామని తెలిపారు. తుది నివేదికను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలియజేశారు.

# తెలంగాణలో పూల పండుగకు వేళాయే

## బతుకమ్మ పండుగకు సర్వం సిద్ధం..





**కోదాడ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** ప్రతిసంవత్సరం భాద్రపద మాస అమావాస్య రోజున తెలంగాణపల్లెల్లో తొమ్మిది రోజులు ఆడపడుచులు జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ. ఇది పూల పండుగగా ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలోనే మహిళలు జరుపుకునే ఏకైక పండుగ. తెలంగాణలో సాంస్కృతిక , సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచింది. ప్రతి పల్లె పూల జాతరగా కనబడుతుంది.ఈ పండుగకు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది, కాకతీయుల పరిపాలనలో బతుకమ్మ పండుగ గొప్పగా వర్ధిల్లింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 జూన్ 16న అధికారక పండుగగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**చారిత్రక నేపథ్యం:**

బతుకమ్మ పండుగకు చారిత్రక నేపథ్యం ఉంది. తమిళనాడులో తంజావూరు కేంద్రంగా చేసుకొని చోళ రాజులు పాలన చేశారు. వారిలో మొదటి రాజరాజు తంజావూరులో బృహదీశ్వరాలయం నిర్మించాడు. ఆలయంలో మహా శివలింగాన్ని ప్రతిష్టించడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వేములవాడలో రాజరాజేశ్వరాలయం లో ఉన్న శివలింగాన్ని తీసుకువెళ్లి అక్కడ ప్రతిష్టించారు. మహా శివలింగాన్ని తీసుకొని వెళ్లడంతో పార్వతి దేవి దుఃఖ భరితురాలైంది. ఆమెని ఊరడించడానికి ప్రజలు, మహిళలు పూలతో మేరు పర్వతంలా పేర్చి పాటలు పాడుతూ ఆమెను శాంతింప చేశారు.నాటి నుండి బతుకమ్మ గా పేరుంది.

మరో కథనంలో నిజాం పాలనలో గ్రామాలలో ఉండే భూస్వాములు, దేశ్ ముఖ్ లు, పెత్తందారులు గ్రామాలలో ఉండే మహిళలను చెరబట్టి వారిపై అత్యాచారాలు చేసేవారు. ఈ దురాగతాలకు తట్టుకోలేని మహిళలు చాలామంది ప్రాణాలర్పించారు. వారిని గుర్తు చేసుకుంటూ గ్రామాలలో తోటి సహచర మహిళలు తంగేడు, చామంతి, గునుగు, జిల్లేడు పువ్వులతో పేర్చి వారిపై పాటలు పాడుకుంటూ బతుకు అమ్మ అంటూ పాడేవారు. ఆ విధంగా బతుకమ్మ పండుగగా తెలంగాణ పల్లెల్లో ప్రసిద్ధిగాంచినది.

ముందు రోజు గౌరీ పూజ చేసి పసుపు ముద్దను తయారుచేసి పూలతో పేర్చి ప్రారంభిస్తారు . దీనిని ఎంగిలిపువ్వు బతుకమ్మ అంటారు.

2. అటుకుల బతుకమ్మ
3. ముద్దపప్పు బతుకమ్మ
4. నాన బియ్యం బతుకమ్మ
5. అట్లు బతుకమ్మ
6 అలిగిన బతుకమ్మ
7 వేపకాయల బతుకమ్మ
8 వెన్నముద్దల బతుకమ్మ
9 సద్దుల బతుకమ్మ ..

మహిళలు ప్రతినిత్యం బతుకమ్మ ఆటపాటలాడిన తర్వాత గ్రామ సమీపంలో చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. తరవాత తెచ్చిన ఫలహారాలను స్వీకరించడం జరుగుతుంది.

# స్మార్ట్ కిడ్జ్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ పూల సంబురం

- చప్పట్లతో,కోలాట నృత్యాలతో ఆడి పాడిన విద్యార్థులు
- తెలంగాణ పూల పండుగ బతుకమ్మలతో చిన్నారుల సందడి





**ఖమ్మం, సెప్టెంబర్ 20, (జనంసాక్షి) :** పూలను దేవతగా భావించి పూజలు అందించే బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం చిన్నారుల ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకలలో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పలురకాల పూలతో అందంగా పేర్చి తమ తమ ఇళ్ల నుంచి ప్రత్యేక వస్త్రధారణలతో పాఠశాలకు చేరుకొని బతుకమ్మలను ఉంచి వలయాకారంగా చప్పట్ల తాళాలతో, బతుకమ్మ గేయాలతో ఉత్సాహంగా పూల సంబురాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా పరిమితమైన ఈ సంబురాలను పాఠశాలలో అంబరాన్ని అంటేలా నిర్వహించారు. కోలాటం నృత్యాలతో పాఠశాలలో హోరెత్తించారు. ఔషధ గుణాలు కలిగిన పూలను అందంగా, నేర్పుగా బతుకమ్మలను పేర్చడంతో పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో వేడుకలలో మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనాది కాలంగా తెలంగాణ గౌరవ ప్రతిష్టలను బతుకమ్మ సంబురాలు ఇనుమడింప చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆడపడుచుల, చెరువుల పండగగా బతకమ్మ వేడుకలను ప్రకృతి రమణీయతతో ఈ ఉత్సవాలను ఇంటింటా నిర్వహించుకునే పూల సంబురం తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్నదని తెలిపారు. ఔషధ గుణాలున్న పూలతో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజులపాటు పలు రకాల ఫలహారాలతో ఒకరికొకరు ఆత్మీయంగా,సమైక్యంగా ఉంటూ తమ ఆనందాలను పంచుకునే ప్రత్యేక సంబరాలు బతుకమ్మ వేడుకలలో అందరినీ ఉత్సాహంగా ఉంచుతున్నాయన్నారు. తమ పాఠశాలలో తెలంగాణ ప్రత్యేక సంబురం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ద్వారా మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఖమ్మం నగర సమస్యలు పరిష్కరించండి

### సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ గుమస్తాల సంఘ భవనం లో సిపిఎం త్రీ టౌన్ కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం 31 డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత నెల రోజుల్లో గా మా పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి సర్వేలు చేయడం జరిగిందని ఈ సర్వేలో అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయని తెలిపారు . సైడ్ డ్రైనేజీ, పెన్షన్లు , ఇండ్లు, ఇంటి స్థలాలు, పారిశుద్ధ్య సమస్యలు, రోడ్ల విస్తరణ, కోతులు, కుక్కలు తదితర సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆరోపించారు. ఖమ్మం త్రీ టౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి బుక్య శ్రీనివాసరావు త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు పత్తిపాక నాగసులోచన యర్రా రంజిత్, ఎస్ కే ఇమాము, బండారు వీరబాబు, శీలం వీరబాబు, ఎస్కె సైదులు యర్రా మల్లికార్జున, త్రీ టౌన్ కమిటీ సభ్యులు పోతురాజు జార్జి, ఎస్ కే బాబు, రంగు హనుమంత చారి ,సారంగి పాపారావు, వేల్పుల నాగేశ్వరరావు చీకటిమల్ల శ్రీనివాస్ రావు ఎస్ కే అమీనా కన్నే కంటి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## పెంచుతానన్నా పింఛన్లు ఎప్పుడు ఇస్తారు



**చంద్రుగొండ, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** అధికారం లోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మరిచిందని వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ ఇస్తానని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా హామీలను అమలుపరచాలని కోరుతూ చంద్రుగొండ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక సెక్రటరీలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వారాధి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, భోగి కృష్ణయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దివ్య బాల విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**భువనగిరి రూరల్, సెప్టెంబర్ 20(జనంసాక్షి):** మండలం లోని అనాజీపురం గ్రామశివారులో దివ్య బాల విద్యాలయం లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఫౌండర్ రేవరన్ కాటరాజు హాజరై మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది ప్రజలు ప్రకృతిలో దొరికే పూలతో ఆనందంగా జరుపుకునేది అని అన్నారు. కరెస్పాండెంట్ కాట చిన్నప మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ గల చదువుతోపాటు ఆటపాటలతో ఎదగాలని కోరారు ప్రిన్సిపల్ సౌజన్య మాట్లాడుతూ బ్రతుకమ్మ పండుగ మన సంప్రదాయ పండుగలో ముఖ్య మైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



సూర్యాపేట(జనంసాక్షి) : సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, చైర్మన్ జిన్నె రమాదేవి అన్నారు. శనివారం మహర్షి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు. తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోషణమాసం వారోత్సవాలు

## పోషక ఆహారంపై గర్భిణీలు బాలింతలకు అవగాహన

**వేములపల్లి సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం బుగ్గబాయిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణమాసం కార్యక్రమంలో భాగంగా పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు సంపూర్ణ ఆరోగ్యం తదితర అంశాలపై వేములపల్లి సెక్టర్ సూపర్వైజర్ పరిమి రజిని గర్భవతులు ,బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు సమతుల ఆహారం తీసుకోవాలని చిరుధాన్యాలు, పప్పు, దినుసులు, ఆకుకూరలు, పండ్లు ,పాలు ,మాంసం, చేపలు, గుడ్లు పల్లీలు బెల్లం నువ్వులు తప్పనిసరి ఆహారంలో తీసుకోవాలని తల్లులకు సూచించారు . అనంతరం అంగన్వాడి సిబ్బంది బాలింతలు గర్భవతులు కిశోర బాలికలతో ప్రతిజ్ఞచేయించారు .. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ రోజా, ఏఎన్ఎం శైలజ, ఆశా వర్కర్ లక్ష్మి, తల్లులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల విద్యార్థుల

# బతుకమ్మ వేడుకలు



**ఆత్మకూరు (ఎస్) సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండల కేంద్రం లోని పీఎం శ్రీ మోడల్ స్కూల్ ఆత్మకూరు %రా% లో బతుకమ్మ పండుగ వేడుకలను శనివారం విద్యార్థినీలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడటం జరిగింది.లిపేపర్ తొ చేసిన బతుకమ్మ అందరినీ ఆకర్షించింది.లి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణలో జరుపుకునే అతిపెద్ద పండుగ అని మన సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు రుక్మిణి జ్యోతి నిర్మల లక్ష్మి స్వప్న భవాని హుస్సేన్ బి తో పాటు ఉపాధ్యాయులు భూతం యాకమల్లు రమేష్ శ్రీను కరుణాకర్ తిరుమలేష్ గణేష్ శ్రీధర్ కృష్ణయ్య బాబు రంగారెడ్డి డానియల్ పాల్గొన్నారు.

## శ్రీకాంత్ (అసిస్టెంట్ లైన్మెన్)సన్మానించిన విద్యుత్ శాఖ జిల్లా అధికారి సుధీర్ కుమార్



భువనగిరి, సెప్టెంబర్ 20(జనం సాక్షి): ప్రజలకు మరియు రైతులకు కరెంట్ సకాలంలో ఇవ్వాలనే చిత్తశుద్ధి బీదన శ్రీకాంత్ (ఆలేరు అసిస్టెంట్ లైన్మెన్ మన సంస్థకే వన్నె తెచ్చే విధంగా ఉందని మీలాంటి నిర్వయస్తులు మన సంస్థలో పనిచేయడం గర్వకారణం అని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ జిల్లా అధికారి రాయరాల సుధీర్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొలను పాకలోని మల్లన్న కుంట చెరువులు నిండిన నీళ్లను ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరా లో టెక్నికల్ లోపాన్ని సరిచేసి సమస్యను పరిష్కరించినందుకు శ్రీకాంత్ ను రైతులు విద్యుత్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్, సెక్రెటరీ రేఖల బాల నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ సంకూరి సిద్ది లింగం, జిల్లా ట్రెజరర్ యేసు శ్రీనివాస్ మరియు ఇతర నాయకులు, అధికారులు పాల్గొనడం జరిగింది.

## పురోహితుల సమక్షంలో పాత్రికేయులకు ఆత్మీయ సన్మానం



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాత్రికేయులు చేసే సేవలు చిరస్మరణీయం అని పాత్రికేయుల సేవలను కొనియాడుతూ శనివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ ప్రముఖ పురోహితులు పాలా గణపతి శర్మ, పాలా సదాశివశర్మ, గ్యారపాటి భాస్కర శర్మల సమక్షంలో కొండమల్లేపల్లి మండల పాత్రికేయులకు ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎలాంటి లావాదేవీలు ఆశించకుండా సమాజానికి మేలు చేయాలని దృఢ సంకల్పంతో అహర్నిశలు శ్రమించి పాలకుల తప్పిదాలను ఎండగట్టుతూ తమ ప్రాణాలను, కుటుంబాలను త్యాగం చేస్తూ నిత్యం ఏదో ఒక సమస్యను వెలికితీస్తూ సమాజానికి చైతన్య పరుస్తున్న పాత్రికేయులను హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. పాత్రికేయులు లేనిది సమాజం మునగడ సాధించడం కష్టం అన్నారు. పాత్రికేయులు రకరకాల సమాచారాలను సేకరిస్తూ సమాజాన్ని చైతన్య పరచడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి నీలా లక్ష్మయ్య, పాత్రికేయుల సంఘం మండల అధ్యక్షుడు మద్ది శ్రీనివాస్ రెడ్డి, భూతరాజు సత్తయ్య, మండలంలోని వివిధ పత్రికల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ నూతన భవనం ప్రారంభోత్సవం

**హాలియా సెప్టెంబర్ 20 జనంసాక్షి**



అనుముల మండల పరిధిలోని ఆలీ నగర్ వద్ద అంగన్వాడి భవనాన్ని శనివారం నాడు నూతన భవనాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, కుందూరు రాజేందర్ రెడ్డి, గౌని రాజా రమేష్, వెంపటి శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్, సిడిపిఓ ఉదయశ్రీ, సూపర్వైజర్లు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు 12 నెలల జీతం ఇవ్వాలి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రైవేట్ ఉపాధ్యాయులకు 12నెలల జీతం ఇవ్వాలని ప్రైవేట్ యాజమాన్యాలను తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెపి కుమార్ కోరారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, సన్మానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయు లకు ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. విద్యా రంగంలో అందించిన సేవలకు గాను టిపియుఎస్ ఆధ్వర్యంలో ప్రైవేటు టీచర్లను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లావణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రవి కుమార్ దంపతులు పాల్గొని మాట్లాడారు. సమాజాన్ని మార్చగలిగే శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉన్నదన్నారు. ఉత్తమ విద్యను అందించడం ద్వారా విద్యార్థుల నడవడికలో మార్పు తెచ్చి తద్వారా సమాజాన్ని మార్చవచ్చని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని, సమాజాన్ని మార్పు దిశగా నడిపించే శక్తి ఉపాధ్యాయులకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు పిల్లలమర్రి కళింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి ఉపేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు, బచ్చలకూరి జానయ్య, ఉపాధ్యక్షులు మహేష్, శెట్టి రాజశేఖర్, ధరావత్ రవీందర్ నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి, డికొండ ఉషారాణి, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, లక్ష్మణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గిరిజన తండాల అభివృద్ధి :ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** కాంగ్రెస్ తోనే గిరిజన తండాల అభివృద్ధి సాధ్యమని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు .శనివారం మండలంలోని నాయకుని తండాలో 2 కోట్ల 80 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆయన అనంతరం మాట్లాడుతూ, గత ప్రభుత్వం సబ్ స్టేషన్ పనులు చేయకుండా జాప్యం చేసి కాలం వెళ్లదీసిందని ఆరోపించారు. విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న గిరిజనుల దశాబ్దాల కల సహకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు . పైలెట్ ప్రాజెక్టులో సిద్ధం చేసిన రైతుల భూముల పట్టాలు అతి త్వరలో భారీ సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన పట్టా పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తామని తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కింద నాయకుని తండా నుండి సపావట్ తండా, జమ్మనకోట నుండి పైలాన్ ,గోడుమడక నుండి తునికినూతల ,రంగుండ్ల నుండి లక్ష్మీపురం వరకు లింకు రోడ్లు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, డి ఈ శ్రీనివాస చారి ,ఏడి దీప్తి ,తిరుపతయ్య ,నాగేశ్వరరావు, ఏఈ వెంకట్ రెడ్డి, మేరావత్ మునినాయక్ ,కృష్ణ నాయక్ ,లాలు నాయక్ , బిచ్చాలు ,నాగేందర్ ,కొండల్ వెంపటి శ్రీను, బిక్కు ,శౌరి ,కొండ ,బీలు తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలకు పరామర్శ

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి

**మునుగోడు సెప్టెంబర్ 20(జనంసాక్షి):** మునుగోడు మండల పరిధి కొంపల్లి,చీకటిమామిడి గ్రామాలకు చెందిన దాసరి శ్రీశైలం యాదవ్,పగిళ్ల లక్ష్మమ్మ ఇటీవల కాలంలోనే స్వర్గస్తులైనారని,ఇరువురి కుటుంబాల సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారగోని అంజయ్య గౌడ్,డోకూరి వేణుగోపాల్ రెడ్డి,పగిళ్ల జానీ,తదితరులు ఆమె వెంట ఉన్నారు.



## పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 20(జనంసాక్షి):** గర్భిణీలు బాలింతలు చిన్నారులు కిశోర బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఐసిడిఎస్ ఆగామోత్కూర్ సెక్టర్ సూపర్వైజర్ జె నాగమణి అన్నారు. శనివారం దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టఆగామోత్కూర్ సెక్టర్ పరిధిలోని చిరుమర్తి అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె .నాగమణి పాల్గొని మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత, గర్భిణీ స్త్రీలు, బాలిం తలు, పిల్లలు తీసుకోవాల్సిన పోషక విలువలు గల మిల్లెట్స్ పప్పులు,బెల్లం, మునగకాయలు మునగ ఆకుకూరలు, నువ్వులు, ఖర్జూరము, గుడ్లు ,పాలు తదితర పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగేప్రయోజనాలను వివరించారు. ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆమె కోరారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు .ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వామి, ఏఎన్ఎం వనజత,అంగన్వాడి టీచర్లు జ్యోతి ,వెంకటమ్మ, రుద్రమ్మ ,ఆయాలు ప్రేమలత,నిర్మల ,ఆశాలు కోటమ్మ ,సరిత, తో పాటు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## సేవ పక్వాడ్ - స్వచ్ఛభారత్ నిర్వహణ..

**కనగల్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**
దేశప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు లో భాగంగా సేవ పక్వాడ్ (సేవాపక్షం) సందర్భంగా బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్వేశిపురం ఎల్లమ్మ ఆలయ సమీపంలో స్వచ్ఛభారత్ ను బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుష్కర ఘాట్ ను శుద్ధి చేయడం మెట్లను శుభ్రపరచడం లాంటి సేవలను చేపట్టారు. నాయకులు మాట్లాడుతూగుడి, బడి, జనసంచారం ఉన్నచోట స్వచ్ఛ సేవకార్యక్రమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కౌన్సిలింగ్ సభ్యులు పిండి పాపిరెడ్డి, జిల్లా కమిటీ కౌన్సిల్ సభ్యులు పులకరం బిక్షం, మండల పార్టీ అధ్యక్షులు పి బిక్షం, మండల ప్రధాన కార్యదర్శి పంతంగి సైదులు గౌడ్, దాసరి వెంకన్న, నీలకంఠం వెంకన్న జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి తిరందాసు కనకయ్య, నగర కంటి శంకర్ గౌడ్, మనమిద్ద వీరయ్య, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జి బొమ్మ పాల గణేష్, ముత్యాల మధు తదితరులు పాల్గొన్నారు.



## ఆసరా పెన్షన్లు పెంపు కొరకు విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా




**హుజూర్ నగర్, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ ఆదేనుసారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆసరా పెన్షన్లు పెంపు కొరకు శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు, వితంతువులు, వృద్ధులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్య కార్యక్రమంకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేరుగ మట్టపల్లి, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ఇందిరాల పిచ్చయ్య రజక మాట్లాడుతూ గత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22నెలలు ఐన ఇంత వరకు పెన్షన్లు పెంచలేదు. వెంటనే పెన్షన్లు పెంచి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్య కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నాయకులు కాలం శ్రీనివాసరావు, పుల్లయ్య, ఇందిరాల పిచ్చయ్య, ఇసాక్, మేరుగ మట్టపల్లి, రూపారాణి, వీరలక్ష్మి, ప్రశాంతి, తారాభీ, శ్రీను, శీలం శ్రీను, నాగచారి, అనిల్, అలవాల శివ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు



**రామన్నపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):** మండలంలో వెల్లంకి – గుండ్రాంపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెల్లంకి లక్ష్మీనరసింహస్వామి ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేసి పూడ్చారు. జెసిబి ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తోలి గుంతలలో నింపారు. ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు చేసిన ప్రయత్నాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గుడ్డేటి శ్రీనివాస్ సభ్యులు పినికేసే గోపాల్ రెడ్డి, రాపోలు ఎల్లయ్య, పినికేశి వినోద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సండ్ల గణేష్, నకిరేకంటే అశోక్, చేకూరి మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

## నోముల మారయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్

**రామన్నపేట,సెప్టెంబర్ 20 (జనంసాక్షి,):** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నోముల మారయ్య ఇటీవల మృతి చెందడంతో శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో జరిగిన దశదినకర్మలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట సుదర్శన్,సత్య ప్రకాష్,కొండల్ రెడ్డి, పర్వతాలు,యాదయ్య, యాదయ్య, శివ, విజయ్, నరసింహ, రమేష్, నరేందర్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సిఐటియు శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ యస్ రమ



పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ యస్ రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శ్రామిక మహిళ జిల్లా సదస్సు ఆర్పి యూనియన్ జిల్లా కార్యదర్శి రామసాని వసంత అధ్యక్షతన జరిగినది. ఈ సదస్సు ప్రారంభానికి ముందు సీనియర్ మహిళా నాయకురాలు పొట్ట యాదమ్మ సీఐటీయూ జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదిగా హాజరైన యస్ రమ గారు మాట్లాడుతూ శ్రామిక మహిళలు పనిచేస్తున్న చాలా రంగాలలో ,ప్రాంతాలలో , ప్రదేశాలలో కనీసం బాత్ రూమ్ ల.సౌకర్యం కూడా ప్రభుత్వం మరియు యాజమాన్యాలు కల్పించడం లేదని విమర్శించారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.దేశంలో మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని 2024 సంవత్సరంలో 31 వేల అత్యాచారాల కేసులు దేశంలో నమోదయ్యాయని ప్రతి 17 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతున్నదని అవేదన వ్యక్తం చేశారు.పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి పని ప్రదేశంలో కంప్లైంట్ బాక్స్ లు ఏర్పాటు చేయాలని ఉన్న అది అమలుకావడం లేదని విమర్శించారు. మహిళలను ఐక్యం చేసి వారిని హక్కుల కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ జిల్లా సదస్సు లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,గ్రామ పంచాయతీ యూనియన్ మహిళ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ,రిసోర్స్ పర్సన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసాని వసంత, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కుసుమ కళ్యాణి , నాయకులు పరమేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.





## కక్కిరేణి పాఠశాలలో విద్యార్థులు, తల్లులతో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ సంబరాలను ప్రారంభించిన ఎంఈఓ గవ్వ జ్యోతి

**రామన్నపేట, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**
మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్, టీచర్ అసోసియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. మన తెలంగాణ సంస్కృతిని కాపాడుకునే కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు తల్లులు విశేషంగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు, పాఠశాల పట్ల పి.టి .ఏ సమావేశాలకు హాజరై మరియు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న తల్లులకు ఒకరికి లక్కీ డ్రా ద్వారా విలువైన చీరతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థుల తల్లులకు స్టీల్ ప్లేట్లను బహుకరించారు. ఇదే తరహాలో పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాల్గొని సహాయ సహకారాలు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉపేందర్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి , కృష్ణ , స్వర్ణలత , తనుశ్రీ విద్యార్థుల తల్లిదండ్రులు వేముల సైదులు ,రమేష్ , గుండు సైదులు , వెంకన్న , రాజు , భవాని , కావ్య , మాధురి , సరిత , సంతోష , ప్రమీల , నర్మద , లావణ్య , అనూష రమ్య , స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**చండూరు, సెప్టెంబర్ 20 (జనంసాక్షి ) :**
చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సీన్ షైన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. రకాల పువ్వులతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోడి వెంకన్న మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాల నైవేద్యాలతో బతుకమ్మలను రకరకాల పువ్వులతో పేర్చి బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు నిర్వహిస్తారని మరియు వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినులు నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



**ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిచెరుకుపల్లి నాగేశ్వరరావు**

పెన్ పహాడ్ జనంసాక్షి

## ఎస్పీ చేతుల మీదుగా రివార్డు పొందిన - ఎస్ఐ సురేష్ రెడ్డి



**చిలుకూరు, సెప్టెంబర్ 20 (జనం సాక్షి):**
చిలుకూరు మండల పరిధిలోని గ్రామాల్లో కేసుల సమర్థ నిర్వహణ,త్వరగా కేసుల పరిశోధన చేసినందుకు గాను చిలుకూరు మండల ఎస్ఐ సురేష్ రెడ్డికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా రివార్డును అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు, స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న ఎస్ఐ సురేశ్?? రెడ్డికి పోలీసు సిబ్బందితో పాటు స్థానికులు అభినందనలు తెలిపారు.

## గుర్రంపోడు మండల విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

**గుర్రంపోడు: సెప్టెంబర్ 20 (జనంసాక్షి)**



గుర్రంపోడు: నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల కుమారస్వామి కి వైద్య విద్యలో అవకాశం లభించింది. 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన నీట్ పరీక్షలో 412 మార్కులు సాధించిన ఆయనకు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్(బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) సీటు కేటాయిస్తూ కళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, వరంగల్ ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ఆర్డర్ జారీ చేసింది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్థులు, బంధువులు మిత్రులు కుమారస్వామికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా నిలవాలని ఆకాంక్షించారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు..




**చండూరు, సెప్టెంబర్ 20 ( జనంసాక్షి ) :**
సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. రాష్ట్రంలో విద్యా సంస్థలకు దసరా సెలవులు ప్రారంభం కానున్న దృష్ట్యా ముందస్తు బతుకమ్మ సంబరాలను చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గౌరీదేవికి పూలమాలలు వేసి పూజ చేసి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ... బంధాలు మరియు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ.... ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ0 వెంకన్న గౌడ్, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.